# పాతబస్తీకి మెట్రో ఇంకెంతకాలం

**ఎంజీబిఎస్ నుంచి పలక్‌నుమా వరకు పూర్తిచేయాల్సింది 5.5 కి.మీ**

**పూర్తి చేయాలంటే సుమారు రూ.2వేల కోట్ల నిధులు అవసరం**

**ఈసారి కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో 500 కోట్లు కేటాయింపు**

**గత బడ్జెట్‌లోనూ రూ.500 కోట్లు కేటాయించినా విడుదలకానీ నిధులు**

**పనులు ఎప్పుడు మొదలెట్టినా మూడేళ్లు పడుతుందంటున్న ఇంజినీర్లు**





పాతనగరం వరకు నిర్మాణం చేపట్టాలంటే స్థానికులు పెద్దఎత్తున ఆస్తులను కోల్పోవాల్సి వస్తోందని, అలైన్‌మెంట్ మార్చాలని స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టుబట్టారు. దీంతో జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు మాత్రమే పనులు పూర్తి చేశారు. కాగా, ప్రాజెక్టు ఆలస్యంకావడంతో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు చేపట్టాల్సిన 5.5 కిలోమీటర్ల పనులను అలాగే వదిలేయడంతో పాతనగరవాసులకు ఇప్పటివరకు మెట్రోరైలు అందని ద్రాక్షగా మిగిలింది. అయితే ఇక్కడి ప్రజలకు మెట్రో తప్పకుండా అందుబాటులోకి తీసుకువస్తామని తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు, బడ్జెట్ సమావేశాల సమయంలో చెప్పిన విధంగానే పాతబస్తీ మెట్రోకు రూ.500 కోట్లు కేటాయించారు. దీంతో పాతబస్తీ మార్గాన్ని పూర్తి చేస్తే కారిడార్ 2లో పెండింగ్ పనులు లేకుండా ఉండనుంది.

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మెట్రో తొలిదశలో అలైన్‌మెంట్ వివాదాలతో ఆగిన ఎంజీబిఎస్-ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లకు గాను ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా మధ్య మిగిలిన మెట్రో పనులు పూర్తి చేయాలంటే సుమారు రూ.2వేల కోట్ల నిధులు అవసరం అవుతుందని అంచనా. గత బడ్జెట్‌లోనూ రూ.500 కోట్లు కేటాయించినా నిధులు మంజూరు కాలేదు. ఈసారి కూడా ప్రభుత్వం బడ్జెట్ లో 500 కోట్లు కేటాయించారు. దీంతో ప్రభుత్వం ఎప్పుడు పచ్చజెండా ఊపుతుందనేది చూడాల్సి వుంది. ఈ పనులను ఎల్అండ్‌టి మెట్రో పూర్తి చేయాలి. ప్రభుత్వం నిధులిస్తే చేయగలమని సంస్థ అంటోంది. చిన్న మార్గమే అయినా వెయ్యికిపైగా ఆస్తులు సేకరించాల్సి ఉంది. ఇందులో మతపరమైన కట్టడాలు ఎక్కువగా ఉన్నాయి. మార్కింగ్ చేసినంత వరకు వీటిని తొలగించడం పెద్ద సవాలే. ప్రభుత్వ చొరవతోనే అది సాధ్యం. ఇక్కడి భవనాలు చాలా వరకు కూలిపోయే దశలో ఉన్నాయి. ఆస్తుల సేకరణ చేపడితే ఆయా యజమానులు ఇచ్చేందుకు సిద్ధం ఉన్నారని మెట్రోవర్గాలు పేర్కొంటున్నాయి. భూగర్భంలో పైపులైనులు, కేబుళ్లు, పురాతన వరద కాలువలు ఉన్నాయి. వీటిని తొలగిస్తే కొత్త సమస్యలు ఎదురయ్యే ప్రమాదముంది. నష్టం జరగకుండా పనులు చేయాలంటే స్తంభాల అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాల్సి ఉంది. ఇదీ పెద్ద సవాల్. స్తంభం స్థానాలు మార్చడమా?అక్కడ ఉన్న యుటిలిటీస్‌ను తరలించడమా అనే చర్చ జరుగుతోంది. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా మధ్య గ్రౌండ్ ఫెనెట్రేటింగ్ రాడర్ (జీపీఆర్) సర్వే ద్వారా రోడ్డు తవ్వకుండానే భూగర్భంలో రాళ్లు, పైపులు, కేబుల్స్ ఎక్కడ ఉన్నాయి. ఏ మేరకు ఉన్నాయనేదానిపై అంచనాకొచ్చారు. అలైన్‌మెంట్ మార్గంలో పెద్ద ఎత్తున మంచినీటి, వరదనీటి పైపులు, విద్యుత్ ఇతర కేబుళ్లు ఉన్నట్లు గుర్తించారు. మెట్రో స్తంభాలు వేసేందుకు ఇదే పెద్ద సవాల్‌గా ఉంది. సేకరించే ఆస్తుల్లో ప్రార్థనా స్థలాలున్నాయి. ఈ రెండు పనులు పూర్తిచేస్తేనే మెట్రగోకు అడుగు ముందుకు పడుతుంది. అన్ని ప్రత్యామ్నాయాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. మెట్రో అలైన్‌మెంట్ దారుల్‌షిపా నుంచి శాలిబండ మీదుగా ఫలక్‌నుమా వరకు వెళ్తుంది.

ఈ నేపథ్యంలో పాతబస్తీ వరకు మెట్రో రైలు నిర్మాణానికి ఎంతకాలం పడుతుంది? సరిపడా నిధులు ప్రభుత్వం సమకూర్చగలదా? పనులు ఎప్పుడు మొదలెట్టినా మూడేళ్లు పడుతుందని మెట్రో ఇంజినీర్లు అంటున్నారు. అలైన్‌మెంటగ్ వివాదాలతో జేబీఎస్ నుంచి ఎంజీ బిఎస్ వరకే నిర్మించారు. పాతబస్తీ వరకు మెట్రోకు ప్రభుత్వం అనుమతివ్వగానే పనులు మొదలు పెట్టేలా హైదరాబాద్ మెట్రోరైల్ సంస్థ సన్నద్ధంగానే ఉంది. హైదరాబాద్ మెట్రో తనవంతు పాత్రను పోషిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తున్న జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్), మహాత్మా గాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్) కారిడార్ 2 ప్రారంభమై మూడేళ్ళు పూర్తవుతోంది. పేద, ధనిక భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకొని నిర్విరామంగా సేవలందిస్తున్న మెట్రో కొంత కాలంగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు 2012లో నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాలు సుమారు రూ. 14,132 వేల కోట్లు వెచ్చించాయి. ఎల్అండ్‌టీ, మెట్రో సంస్థలు మొదటి దశలో 72 కి.మీ.ల మేరకు పనులు చేపట్టాలని నిర్ణయించాయి. ఇందులో ఇప్పటివరకు 69.2 కి.మీ.ల మేరకు పనులు పూర్తి చేసి రైళ్ళను అందుబాటులోకి తీసుకువచ్చారు. 2017 నవంబరు 29న మొదటి రైలు నాగోలు, మియాపూర్, అమీర్‌పేట్ మార్గంలో ప్రారంభించారు. కాగా కారిడార్ 2 కింద చేపట్టిన జేబీ ఎస్, ఎంజీబీఎస్ మార్గాన్ని 2020 ఫిబ్రవరి 7న అందుబాటులోకి తీసుకువచ్చారు. మెట్రో కారిడార్ 2 జేబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు చేపట్టాలని ఎల్అండ్‌టీ భావించింది.



# హైదరాబాద్ వార్త

## ఫార్ములా ఇ-రేస్‌కు నగరం సిద్ధం



**దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఈ-ఫార్ములా రేసింగ్**

**గంటకు 322 కిలో మీటర్ల వేగంతో దూసుకెళ్లనున్న కార్లు**



**పోటీలు ఇలా..**

**పోటీలలో భాగంగా నాలుగు రోజుల ముందు నుంచే వివిధ కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించే సాధన రేస్‌లకు పాఠశాలల పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పించనున్నారు. 11న అసలైన సమరం ప్రారంభమవుతుంది. ఆ రోజు ఉదయం 10 గంటలకు క్వాలిఫైయింగ్ రేస్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ప్రధాన రేస్ జరగనుంది. ఎలక్ట్రిక్ కార్లతో ఫార్ములా ఈ-రేస్‌కు దేశంలోనే తొలిసారిగాహైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వడం సర్వాత్రా ఆసక్తి నెలకొంది.**

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఇండియాలో తొలిసారిగా జరిగే ఫార్ములా ఈ-రేస్‌కు నగరం ఆతిథ్యం ఇవ్వడం విశేషం. హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8కిలోమీటర్ల స్ట్రీట్ సర్క్యూట్‌పై ఫార్ములా-ఈకార్లు మెరుపు వేగంతో దూసుకెళ్లనున్నాయి. 11న జరిగే మెగా ఈవెంట్ కోసం ట్రాక్, గ్యాలరీ ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే ట్రాక్‌పై ఇండియన్ రేసింగ్ లాగ్‌లో ఫార్ములా లెవెల్-3 కార్ల స్పీడ్ చూసిన జనాలకు ఇప్పుడు 300 ప్లస్ స్పీడ్‌తో దూసుకెళ్లే జెన్3 'ఈకార్లు' మరింత కిక్‌ను ఇవ్వనున్నాయి. మరో నాలుగు రోజుల్లో జరిగే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ గురించి తెలిసిన వాళ్లకు ఫార్ములా 1,2,3,4 లెవెలన్స పోటీలపై అవగాహన ఉండే ఉంటుంది. వీటిలో పోటీపడే కార్లన్నీ ఫ్యూయెల్‌తో నడుస్తాయి. బ్యాటరీ (ఎలక్ట్రిక్) సాయంతో నడిచే ఎలక్ట్రిక్ కార్లతో నిర్వహిస్తున్న ఏకైక రేసింగ్ ఛాంపియన్‌షిప్ ఫార్ములా రేస్‌కు హైదరాబాద్ నగరం రెడీ అవుతోంది. ఈ నెల 11న స్ట్రీట్ సర్క్యూట్‌పై పోటీలు జరుగనున్నాయి. 2014లో బీజింగ్ నగరంలో ఈ రేసింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మోటారు స్పోర్ట్స్‌ను ఆర్గనైజ్ చేసే ఇంటర్నేషనల్ ఆటోమొబైల్ ఫెడరేషన్(ఎఫ్ఐఏ) 2019లో దీనికి వరల్డ్ ఛాంపియన్‌షిప్ హోదా ఇచ్చింది. అప్పటి నుంచి దీన్ని 'ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా-ఈ వరల్డ్‌ఛాంపియన్‌షిప్'గా పిలువబడుతోంది. ఎలాంటి కార్బన్ ఎమిషన్స్ (ఉద్గారాలు') వెలువడని ప్రపంచంలోని తొలి స్పోర్ట్స్ ఈవెంట్ ఇదే. సాధారణంగా ఫార్ములా రేసులన్నీ సిటీ ఔట్‌స్కర్ట్స్ ఇండ్లకు దూరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక రేసింగ్ ట్రాక్‌పై జరుగుతాయి. కానీ సిటీ మధ్యలో రోడ్లపై ఏర్పాటు చేసిన ట్రాక్(సీట్ సర్క్యూట్) పై జరగడం ఫార్ములా రయ్‌రయ్‌మంటూ దూ సుకెళ్లే జెన్3 కార్లతో 'ఈ రేస్' ఫ్యాన్స్‌కు మరింత వినోదం ఇవ్వడంతో పాటు ఎయిర్‌పొ ల్యూషన్, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించాలనే విషయంలో మంచి సందేశం ఇస్తోంది. ఈ రేసింగ్ సిరీస్‌తో ఎలాంటి పొ ల్యూషన్ ఉండదు. ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారీ, వాడకాన్ని ప్రోత్సహించేలా చేస్తోంది. ప్రతి తర్వాతి సీజన్‌లో ఉద్గారాలను తగ్గించే అవకా శాలను గుర్తించేందుకు కృషి చేస్తోంది. 100శాతం రినవబుల్ (పునరుత్పాదక ఇంధన) టార్గెట్‌ను అందుకునేందుకు ఫార్ములా ఈ ఇప్ప టివరకు అన్ని సీజన్లలో 52శాతం వ్యర్థాలను రీసైకిల్ చేసింది. కాగా ఫార్ములా-ఈ2 రేసులో 11 టీమ్స్ పాల్గొంటుండగా ప్రతి టీమ్‌లో ఇద్దరేసి డ్రైవర్ల చొప్పున పోటీ పడతారు. ఈ 11 టీమ్స్‌లో సొంతంగా తయారు చేసిన క్లాను వాడేవి ఏడు జట్లు. ఇండియాకు చెందదిన మ హీంద్ర టీమ్ సొంత కార్లతో బరిలోకి దిగు తోంది. మిగతా 4 టీమ్స్ వివిధ కంపెనీలకు చెందిన కార్లను ఖరీదు చేసి పోటీపడతాయి. అదే విధంగా ఇంతర మోటారు స్పోర్ట్ ఈవెంట్స్‌తో పోలిస్తే ఫార్ములా-ఈరేసులో ఉపయోగించే కార్లే ఈ ఈవెంట్‌లో ప్రత్యేకంగా మారుస్తాయి. ఫార్ములా-ఈ రేసులో గతంలో జెన్1, జెన్2 కార్లను ఉపయోగించారు. ఇప్పుడు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో రూపొందించిన జెన్3 కార్లను వాడుతున్నారు. జెన్1, జెన్2 కార్లతో పోలిస్తే వీటి ఎత్తు, పొడవు, బరువు తక్కువ. స్పీడ్ మాత్రం ఎక్కువ. ఇవి మ్యాగ్జిమమ్ గంటకు 322 కి.మీ వేగంతో దూసుకెళ్లనున్నాయి. కాగా దిగ్గజ 11 ఆటోమోబైల్ కంపెనీల 22 మంది డ్రైవర్లు కొత్త ఎలక్ట్రిక్ కార్లతో సత్తా చాటబోతున్నారు. ఇప్పటికే ప్రత్యేక కార్గో విమానంలో నగరానికి కార్లు చేరుకున్నాయి. విడిభాగాలుగా వచ్చిన ఇవి ఐమాక్స్ పక్కనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్స్‌లో సిద్దమవుతున్నాయి.

## దళితుల అభివృద్ధి కోసమే దళిత బంధు : మంత్రి తలసాని



దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కారును అందజేస్తున్న మంత్రి తలసాని తదతరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: దళితుల అభివృద్ధి కోసమే ముఖ్య మంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లకుంటకు చెందిన పద్మ కిషోర్‌కు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కారును మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసం వద్ద లబ్ధిదారునికి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న మనుస్మృతి మహోన్నత గ్రంధం ఆవిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: వేద ధర్మ ప్రచార ట్రస్ట్ ఆద్వర్యంలో రూపొందించిన ప్రపంచ ప్రసిద్దిగాంచిన మనుధర్మ శాస్త్రం మనుస్మృతి మహోన్నత గ్రంధాన్ని ఈ నెల 11న ఆవిష్కరిస్తున్నట్లు వేదధర్మ ప్రచార ట్రస్ట్ అధ్యక్షురాలు, ఆవిష్కరణ నిర్వాహకురాలు మర్రి రాధా దేవి ఓ ప్రకటనలో మంగళవారం పేర్కొ న్నారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్ సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మహాకవి బృహద్విసహస్రావధాని డా. మాడుగుల నాగఫణి శర్మ ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షు లుగా ప్రభుత్వ సలహాదారులు కె.వి.రమణాచారి, విశిష్ట అతిథిగా ఏ.పి పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి సుబ్రహ్మణ్యం, ప్రత్యేక అతిథులుగా జ్యోతిర్లింగ పీఠాధిపతి డా. రామడుగు నరసింహా చార్యులు, ఆత్మీయ అతిథిగా ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులు విఠల్ రావు ఆర్య, గ్రంథ పరిశీలకులుగా నరసింహాచార్యులు, ఆచార్య చెన్నప్ప, ఆచార్య శోమశేఖర్, ముద్రణదాతలైన డా. పాపులూరి సుబ్బా రావు, చిలుముల సత్యారెడ్డితో పాటు పలువురు ప్రముఖుల, ధర్మశాస్త్రాభిమానులు పాల్గొననున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మహదేవ్ మందిరంలో 21 వేల రుద్రాక్షలు పంపిణీ



చార్మినార్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు 21 వేల రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని ఆయన తెలియజేశారు. చార్మినార్ సమీపంలో ఉన్న శ్రీ మహదేవ్ మందిరం చాలా పురాతనమైనది. చార్మినార్‌కు అతి దగ్గరలో చార్‌కమాన్ షరాఫీ అసోసియేషన్ ఆధ ర్యంలో కొన్ని సంవత్సరాలు క్రితం చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరాన్ని నిర్మించారు.మందిరంలో స్పటిక శివలింగాన్ని ఏర్పాటు చేయటంతో ప్రతీ రోజు అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించటానికి వస్తుంటారు.కాగా ప్రతీ సంవత్సరం మందిరంలో శివరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయి.ఫిబ్రవరి 18వ తేదీన జరగనున్న శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీ మహదేవ్ మందిరాన్ని సుందరంగా తీర్చి దిద్దారు.శివరాత్రి రోజున తెల్లవారు జామున రుద్రాభిషేకం,మహా హారతి, రాత్రి 8.30 గంటలకు భజన సంధ్య కార్యక్రమాలు జరుగుతాయని కన్వీనర్ అజయ్‌కుమార్ అగర్వాల్ వెల్లడించారు. భక్తులకు 21 వేల రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బడ్జెట్‌లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్‌లో 20 వేల కోట్లు కేయించాలని, విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ డిమాండ్ చేశారు. గత 8 యేళ్ళ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బిసిలకు ఒరిగింది ఏమిలేదని, ప్రతి బడ్జెట్‌లో తక్కువగా కేటాయింపులు చేస్తూ బిసిల అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకుంటున్నదని ఆయన ఆరోపించారు. మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో 56 శాతం జనాభా ఉన్న బిసిలకు కేవలం 6,229 కోట్ల బడ్జెట్ ఏమూలకు సరిపోదన్నారు.

## వనస్థలిపురంలో కారు బీభత్సం

**అతివేగం, నిర్లక్ష్యంతో షాపులోకి దూసుకెళ్లిన కారు**



వనస్థలిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : వనస్థలిపురంలో కారు భీభత్సం సృష్టించింది. అతివేగంగా నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఓ షాపు లోపలికి కారు దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు ఆ దారివైపు వెళుతున్న పాదచారులకు తృటిలో ప్రమాదం తపి ్పంది. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌జిఓస్ కాలనీ ప్రధాన రోడ్డుపై మంగళవారం తెల్లవారుజామున సుమారు నాలుగున్నర ప్రాంతంలో బిఎన్‌రెడ్డినగర్‌నుండి రైతు బజార్‌వైపు వెళుతున్న ఎపి 37 బిఎల్ 6363 నెంబర్ కారును వనస్థలిపురంకు చెందిన కారు డ్రైవర్ శ్రీకాంత్ అతివేగంగా, నిర్లక్ష్యంగా కారును నడుపుతూ ప్రధాన రోడ్డుపై గల రోజ్ ఫుట్‌వేర్ షాపులోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు అటుగా వెళుతున్న పాదచారులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కారులో డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురు యువకులు ఉన్నారు. షాపు యజమాని మహ్మద్ ఇషాక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆ సమయంలో కారులో యువకులు ఎక్కడికి వెళుతున్నారో వివరాలు తెలియాల్సి ఉంది. కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

## ముదిరాజ్ భవన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి : మంత్రి హరీష్‌రావ్



కోకాపేట్‌లోని ముదిరాజ్ భవన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచిస్తున్న ఆర్థిక మంత్రి హరీష్‌రావ్

నార్సింగి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని కోకాపేట్‌లో ముదిరాజ్ భవన్‌ను నిర్మాణంను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావ్ పేర్కొన్నారు. మంగళవారం కోకాపేట్‌లోని ముదిరాజ్ భవన్ స్థలంలోకి వచ్చి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను పిలిచి చర్చించారు. రూ.5కోట్లతో నిర్మిస్తున్న ఈ భవనం సకల సదుపాయాలతో వేగంగా పూర్తి చేసి ముదిరాజ్‌లకు అప్పగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హరీష్ రావ్ మాట్లాడుతూ ప్రతీ కులానికి సీఎం కేసీఆర్ అక్కున చేర్చుకున్నారన్నారు. అందరికి కోకాపేట్‌లోని అత్యంత ఖరీదైన భూములను ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం కేటాయించారని, భవనాల నిర్మాణంకు సైతం రూ.5కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే చాలా వరకు భవనాలు పూర్తవుతున్నాయని, కొన్ని కారణాల వలన ముదిరాజ్‌ల భవనం నిర్మాణం ఆలస్యమైందని, ఇప్పటి నుంచి వేగంగా పనులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిరునామా మార్పు కష్టాలు

**ఆధారాలు లేకపోతే తిప్పలే**

**తొందర లేదనుకుంటే.. సొంతింటిదారులు ఒకట్రెండు నెలలు వేచిచూస్తే చిరునామా ధ్రువీకరణ పొందడం పెద్ద కష్టం కాదు. ఇల్లు కొన్నాక ఆస్తి పన్ను మదింపు చేయిస్తే అందులో కచ్చితమైన చిరునామా ఉంటుంది. తద్వారా ఆధార్ కార్డులో చిరునామా మారాలంటే కొంతకాలం ఆగాల్సిందే. ఒకటి మారితే మిగతావన్నీ చకచకా మార్చుకోవచ్చు. అద్దె ఇంట్లో ఉండేవారు సైతం వెంటనే మార్చుకోలేరు. గ్యాస్ బిల్లు ఒక్కటే ఆధారం. గ్యాస్ కనెన్షన్ చిరునామా మార్పిడి అనంతరం ఆధార్ కార్డుపై మార్చుకోవచ్చు. గ్యాస్ పైప్‌లైన్ ఉన్నవారు పైన మాదిరే ఓటరు కార్డు, ఇతరత్రా పత్రాలతో మార్పించుకోవచ్చు. సత్వరం మార్చుకోవాలంటే గెజిటెడ్ అధికారి, కౌన్సిలర్, ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశ్రయించాలి.**

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : చప్పల్‌బజార్‌కు చెందిన సురేష్ పాత ఇంటిని విక్రయించి గండిపేట్‌లో గేటెడ్ కమ్యూనిటీలోకి మారారు. కొత్త ఇల్లు విదేశాల్లో ఉంటున్న కుమారుడి పేరున కొన్నారు. ఇప్పుడు తన ఆధార్ కార్డు చిరునామాను కొత్త ఇంటి అడ్రస్‌తో మార్చుకుందామంటే ఆయన పేరున ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో మార్పు క్లిష్టంగా మారింది. గ్యాస్ బిల్లు, కరెంటు బిల్లు చూపిస్తే ఇంటి చిరునామా మారుస్తారు. గేటెడ్ కమ్యూనిటీ కావడంతో గ్యాస్ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తారు. కరెంటు అంతర్గతంగా పంపిణీ అవుతుంది. బిల్లులుండవు ఎలా మార్చుకోవాలో తెలియక ఆధార్ సెంటర్లు, తపాలా, ఇతర కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. బోడుప్పల్‌లో మూడేళ్ళుగా అద్దెకు ఉంటున్న సంతోష్ ఆధార్ కార్డులో పాత చిరునామా ఉంది. ఇప్పుడుంటున్న చిరునామా ధ్రువ పత్రాలు, బిల్లులు లేకపోవడంతో మార్చుకోలేకపోయాడు. ఇంటి యజమాని అద్దె అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఒప్పుకోకపోవడంతో పాత చిరునామాతోనే నెట్టుకొస్తున్నారు. సొంతిల్లు అయినా..అద్దె ఇల్లు అయినా నగరంలో చిరునామా మార్పు పెద్ద ప్రహసనంగా మారింది. వేసవిలో ఏటా లక్షల మంది కుటుంబాలు ఇళ్ళు మారుతుంటారు. ఒకదానిలో చిరునామా మారితే దీన్ని ఆధారంగా చూపించి మిగతా ఖాతాలు, కార్డుల్లో చిరునామాను మార్చుకోవచ్చు కానీ మొదటిది మార్చుకోవడమే ఎలాగో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. మధ్య వర్తులను ఆశ్రయించి తప్పుడు పత్రాలతో దర్జాగా నగరంలో ఉంటున్నటుల్ల ఎంతో మంది చిరునామాలనఉ అలవోకగా సృష్టిస్తుంటే వాస్తవంగా ప్రస్తుత చిరునామాలో ఉంటున్నా ఆయా వ్యక్తుల పేరుతో ఆ చిరునామాపై పత్రాలు లేకపోవడంతో ఏంచేయాలో పాలుపోవడం లేదు. గతంలో తపాలా కార్యాలయంలో దరఖాస్తు చేసేనత పోస్టుమ్యాన్ ఇంటికొచ్చి ధ్రువీకరించుకున్న తర్వాత చిరునామా ధ్రువీకరణ ఇచ్చేవారు. దీని సహాయంతో మిగతా అన్ని చోట్ల చిరునామా మార్చుకునేవారు. ప్రస్తుతం తాము ఈ సేవలు అందించడం లేదని పోస్టు మాస్లర్ ఒకరు తెలిపారు.

**వెంటనే కావాలంటే..** ఆధార్ కార్డులో చిరునామా మార్పునకు 46 పత్రాల్లో వేటిని సమర్పించినా సరిపోతుంది. కానీ వీటన్నింటిలోనూ పాత చిరునామానే ఉంటుంది. అదే ఇక్కడ సమస్య వెంటనే మార్చుకోవాలనుకున్నప్పుడు సాధ్యం కాదు. ఆధార్ సంస్థ జారీ చేసిన ఫార్మాట్‌లో కౌన్సి లర్, గెజిటెడ్ అధికారి, తహసీల్దార్, ఎమ్మెల్యే, ఎంఎల్‌సి. ఎంపీలు చిరునామాను ధ్రువీకరిస్తే వీటిఐని పరిగణలోకి తీసుకుంటారు. పత్రంలో దరఖాస్తుదారు ఫోటో తప్పనిసరి. తపాలా బ్యాంకు ఖాతా తెరిస్తే ఆ పాస్ బుక్‌లోని చిరునామానఉ ఆధార్‌కార్డులో మార్పునకు గుర్తిస్తారని ఇదే సులువైన మార్గమని పోస్టుమాస్టర్ ఒకరు తెలిపారు.

## ఆటో డ్రైవర్ దారుణహత్య

**భార్యే హత్యచేసింది : బంధువుల ఆరోపణ**



హత్యకు గురైన సురేశ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : బార్య భర్తల మధ్య తలెత్తిన వివాదాలు హత్యకుదారి తీసి ఓ ఆటోడ్రైవర్‌ను హతమార్చేవరకు వెళ్లాయి. ప్రేమించి పెళ్లిచేసుకున్న ఇల్లాలు వ్యభిచారం చేస్తుండటాన్ని సహించలేని భర్త తప్పుడు పనులను మానివేయాలని హెచ్చరించడాన్ని జీర్ణించుకోలేని ఆమె ఎలాగైన భర్తను హత్యచేయాలని ఒక పథకం ప్రకారం హత్యచేసి సహజసిద్ధమైన మరణంగా చిత్రీకరించింది. అయితే పోలీసులకు హత్యపై పలు అనుమానాలు తలెత్తి తమదైన శైలిలో ఇల్లానిని విచారించగా ఆసలు కథంతా బట్టబయలైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా వెలిమెల గ్రామానికి చెందిన కవిడెదేవి సురేశ్(28) స్థానికంగా నివసించే రేణుకను ప్రేమించి పెళ్లిచేసుకుని బతుకుదెరువు నిమిత్తం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లో నివసిస్తూ ఆటో తోలుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరికి 2016లో వివాహం జరగగా వీరికి ఆరేళ్ల, నాలుగేళ్ల పాపలు ఉన్నారు. గతకొంతకాలంగా రేణుక ప్రవర్తనలో అనుమానం వచ్చి ఆమెను తరచూ సురేశ్ హెచ్చరిస్తున్నాడు. దీనితో విసిగి వేసారిన రేణుక తన భర్తను ఎలాగైనా తప్పించాలనే ఉద్దేశంతో ఆదివారం భర్తతో కలిసి మందుతాగింది. అనంతరం సమీపంలో కళ్లుకాంపౌండ్ వెళ్లి కల్లుతెచ్చి భర్తకు తాపించింది. అనంతరం బయట ఆహారం తీసుకురావాలని భర్తకు చెప్పటంతో అతడు వెళ్లి తిరిగిరాలేదు. అయితే భర్తను హత్యచేసిసంచిలో శవాన్ని కుక్కి ఇంటి సమీపంలోని ఆటో పక్కన పడేసి తనకేమీ తెలియనట్లు పడుకుంది. తెల్లారిలేచి చుట్టుపక్కల వారు శవాన్ని చూసి ఇంటివారికి సమాచారం అందించగా వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఇంతవరకు కథబాగే లాగించినా హత్య విషఫయంలో పోలీసుకు అనుమానం కలిగి రేణుకను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది.

తన స్వేచ్ఛకు అడ్డుగా ఉన్న సురేశ్‌ను తన స్నేహితురాలు తన స్నేహితురాలు దేవితో పాటు మరో ఇద్దరి సహాయంతో భర్తను మెడకు చున్నీచుట్టి హత్యచేసి ఇంటిబయట పడేసి వారు నిద్రించారు. అనంతరం తెల్లవారిన తరువాత బస్తీలోని పెద్దలు చూసి చెప్పేవరకు తమకు తెలియదని బుకాయించినట్లు తెలిపారు. పోలీసులు తమదైన శైలిలో విచారించటంతో అసలు విషయం ఆమె ఒప్పుకుని తన స్నేహితురాలు దేవి, మరో ఇద్దరితో కలిసి తానే చంపినట్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి

**ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి**

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రజలు వివిధ విభాగాలకు చెందిన అధికారుల సమన్వయంతో బస్తీలు, కాలనీలలో అవసరమైన ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ వంటి అభివృద్ధి పనులు చేస్తున్నామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు పేర్కొన్నారు. ఖైరతాబాద్, చింతల్ బస్తీలలో వారు వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెంది ఖైరతాబాద్‌ను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమాన నాయకులు, సేవా, స్వచ్ఛంద సంస్థల వారు ప్రభృతులు ఉన్నారు.

## గిరిజన బంధును అమలు చేయాలి

**ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్**



ఓయూలో మాట్లాడుతున్న ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్

తార్నాక, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సీఎం కేసీఆర్‌హామీ ఇచ్చిన గిరిజన బందును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద మాట్లాడుతూ బడ్జెట్‌లో గిరిజన బందుకు నిధులు కేటాయిస్తారని ఎంతో మంది గిరిజనులు ఎదిరి చూశారని బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటన రాలేదని ఆరోపించారు.గిరిజనుల పట్ల ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గిరిజనులకు రాజ్యాంగ బద్ధంగా దక్కాల్సిన ఎలాంటి వాటాలు, నిధులు అందడంలేదని ఆరోపించారు. తాండాలలో గుడాల్లో గ్రామపంచాయితీలుగా చేసి రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా చేయకపోవడం వల్ల తాండాలకు రావలసిన నిధులు దక్కడంలేదన్నారు. ఇప్పటికైనా గిరిజనుల తెలంగాణ ఏర్పాటుకై చేసిన త్యాగాలను గుర్తించి వారి అభివృద్ధి కై పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చందులాల్ రాథోడ్, సురేష్ నాయక్, ప్రవీణ్ తేజావత్, మాలోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ట్రైబల్ కార్పోరేషన్‌కు రూ.2వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రెసిడెంట్ సిస్టర్ వి.కుశంద్ర స్వామి,టుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప,ఉప విద్యా శాఖ అధికారి బాలు నాయక్‌లు తెలిపారు. మంగళవారం రాత్రి మహేంద్రహిల్స్‌లోని ఆగ్జిలియం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శత వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జయంతి, ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన యోగా, నృత్యం, స్కేటింగ్, కరాటే, సంగీతం వంటి పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సమ్మక్క సారాలమ్మ దగ్గర పూజలు



సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : టిపిసిసి అధ్యక్షుడు, ఎం.పి. రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజా సమస్యలపై చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర మేడారం నుండి పాదయాత్ర ప్రారంభిచగా ఈ పాదయాత్ర విజయవంతంగా జరగాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి సీఎం కావాలని మేడారంలోని సమ్మక్క సారలమ్మను కూకట్‌పల్లికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు వేడుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, సీనియర్ నేతలు బందీగా బాలనర్సింహా, మాదరి శ్రీనివాస్, బాలరాజు, ప్రసన్నకుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్సిటీట్యూట్ ఎస్ఐ సిహెచ్.జ్యోతి**

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్సిటీట్యూట్ ఎస్ఐ సిహెచ్.జ్యోతి అన్నారు. ప్రమాదాలను నిరోధించడంలో యువత ప్రముఖ పాత్రపోషించాలని ఆయన సూచించారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని గీతాంజలి స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(టిటిఐ) ఏసీపీ శంకరరాజు సూచనల మేరకు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి జ్యోతి ప్రసంగించారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టవచ్చని, తద్వారా ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తు అంధకారమే అవుతుందని, వారికి లభించే ఉద్యోగవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా డ్రైవ్ చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదం అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శాంత, స్టాఫ్ ఎం.చక్రధర్, ఎన్.నాగరాజు, పరిపాలనా విభాగం అధికారి ఎం.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత

**ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ**



శంకుస్థాపనలో పాల్గొన్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వేగవంతంగా పనులను పూర్తి చేస్తామని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, శుభోదయ కాలనీ, ఏఎస్ రాజునగర్ కాలనీలలో ఒక కోటి పదమూడు లక్షల తొంభై వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కెటిఆర్‌ల సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయినేని చంద్రకాంత్ రావు, ఎర్రబెల్లి సతీష్‌రావు, కార్తిక్‌రావు, హరినాథ్, రాంచందర్ పాల్గొన్నారు.

## సూరారంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర స్ఫూర్తితో ఏఐసీసీ,టీపిసిసి పిలుపు మేరకు మాజీ ఎంపీపీ, టీపీసిసి ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి హాథ్ సే హాథ్ యాత్రను మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 130వ డివిజ న్ పరిధిలో చేపట్టారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంతరెడ్డి సూరారం కాలనీలోని తెలుగు తల్లి నగర్,మైత్రినగర్‌లలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ స్టిక్కర్‌ను వేసి కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ సభ్యులతో కె.ఎం ప్రతాప్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీవేణు గోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.ఎం ప్రతాప్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కె.ఎం ప్రతాప్ మాట్లాడుతూ శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభంగా నిర్వహించిన ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులను అభినందించారు. స్వామివారి దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కె.ఎం ప్రతాప్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాగూర్ విజయేందర్‌సింగ్, పెద్ది మల్లేషం, రత్నం మురళిగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## బెంగాలీ సమస్యల పరిష్కారం కోసం కృషి

**హోంశాఖ మంత్రి మహమూద్ అలీ**



హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసిన బెంగాలీ సమితి ప్రతినిధులు

చార్మినార్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : బెంగాలీ సమస్య లను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర ంలో మంగళవారం పలువురు ప్రతినిధులు రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీని కలిసి ఈ నెల 25,26 తేదీల లో పాతబస్తీ కుడా స్టేడియంలో జరగనున్న హారేరామ్ హారే క్రిష్ణ సంకీర్తన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చే యాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. నడి కూడ్‌లోని శ్రీ కాళీమాత మందిరం వద్ద రహదారిని ఏర్పా టు చేయాలని వారు హోంమంత్రి మహమూద్ అలీని కోరారు.ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ శ్రీ కాళీమాత మందిరం వద్ద రోడ్డును ఏర్పాటు చేస్తామని,బెంగాలీల సమస్యలను తప్పకుం డ పరిష్కరించటానికి పాటు పడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మంజిర, సుమలు పాల్గొన్నారు.

## మూడంతస్థుల భవనం పైనుంచి దూకిన కూలీ మృతి

**కల్లు మాన్పించడంతోనే దూకేసిన కూలీ**

నార్సింగి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కల్లు మాన్పించడంతో మతిస్థిమితం కోల్పోయిన ఓ దినసరి కూలీ మూడంతస్థుల పైనుంచి కిందకు దూకి దుర్మరణం చెందాడు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన కాస్త ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్నాటక రాష్ట్రానికి చెందిన సిద్దు(29) తన భార్య, ఇద్దరు పిల్లలతో నగరానికి వలస వచ్చి గండిపేట్ మండలం పీరంచెరువులోని అక్బర్ కాలనీలో నివసిస్తున్నాడు. భార్య ఇళ్లల్లో పని చేస్తుండగా ఇతడు మేస్త్రీ చేతికిందికి పనికి వెళ్తుంటాడు. కల్లుకు బానిస కావడంతో భార్య, బంధువులంతా కలిసి బలవంతంగా కల్లు తాగడంను మాన్పించారు. ఏళ్ల తరబడి అలవాటు పడ్డ వ్యక్తి ఒక్కసారిగా కల్లు మానేయడంతో చేతులు వణకడం, మతిస్థిమితం కోల్పోవడం వంటి లక్షణాలతో ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలో ఈనెల 5.వ,తేదీన స్థానికంగా ఉన్న మూడంతస్థుల భవనం పైకి ఎక్కి దూకి చనిపోతానంటూ హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు, నార్సింగి పోలీసులు సైతం అక్కడికి వచ్చి సిద్దును దూకకుండా శతవిధాల ప్రయత్నించారు. కొందరు భవనం పైకి ఎక్కడం చూసి దూకుతానంటూ జలక్ ఇవ్వడంతో వారు వెనక్కి తగ్గారు. రెండు గంటల పాటు అందరిని ఇబ్బంది పెట్టి అందరూ చూస్తుండగానే కిందకు దూకేశాడు. ఈ సంఘటనలో అతడి తలకు, నడుంకు, కాల్లు, చేతులకు బలమైన గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతున్న సిద్దు ఆరో తేదీన మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం ఆయన మృతదేహంను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



మహాధర్నాలో పాల్గొని మద్దతు తెలుపుతున్న జూలకంటి రంగారెడ్డి

ధర్నాచౌక్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మిషన్‌భగీరథ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ (సీఐటియూ, టీఆర్ఎస్‌కేవీ, ఏఐటియూసీ, ఐఎఫ్‌టియూ) ఆధ్వర్యంలో మిషన్‌భగీరథ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 11 ను అమలుచేయాలని, పీఎఫ్., ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ మరియు ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై రంగారెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకానికి అవార్డులు, రివార్డులు, కితాబులు వస్తున్నాయని అందుకోసం అహర్నిశలూ కష్టపడిన కార్మికులకు మాత్రం కష్టాలు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యధేచ్ఛగా ఏజెన్సీలు కార్మికుల పొట్టకొట్టి నిలువుదోపిడీ చేస్తున్నారని, వారి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు ఇచ్చి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలకు ఇచ్చే ఎస్ఎస్ఆర్ రేట్లు 18 వేలకు పైగా చూపిస్తున్నప్పటికీ కార్మికులకు మాత్రం కేవలం 8,500 నుండి 12 వేల రూపాయల లోపు మాత్రమే చెల్లించటం దురదృష్టకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నాలో వివిధ కార్మిక సంఘాల నేతలు జంజిరాల శ్రీనివాస్, వంగూరు రాములు, సీ.హెచ్. రాములు, వెంకటయ్య, సుదర్శన్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకటేష్, మద్దెల రవి, బాబురావు, చంద్రయ్య, రామాంజనేయులు, ఎస్.కిరణ్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని శాంతినగర్‌లో ప్రడ్రైనేజీ సమస్య పరిష్కారానికి 6 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన శాంతినగర్‌లో పాదయాత్ర చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో ఆయన శాంతినగర్ లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతినగర్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, ఈ డ్రైనేజీ పైప్‌లైన వేయడంతో ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్య తీరిపోతుందన్నారు. డ్రైనేజీ పైప్ లైన్ పనులు పూర్తి కాగానే వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని శాంతి నగర్‌వాసులు ఎమ్మెల్యేను కోరినట్లు తెలిసింది. అలాగే శాంతినగర్‌లో పాడైన ఇనుప స్తంబాలను తొలగించి వాటి స్తానంలో సిమెంట్ స్తంబాలను వేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు విష్ణువర్ధన్, రోహిత్, జిహెచ్ఎంసి అధికారులు దుర్గా ప్రసాద్, తిరుపతి, విద్యుత్ శాఖ అధికారి ప్రసాద్‌తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ప్రారంభోత్సవాలు ఉంటే ముందుగా తెలియజేయాలి: కార్పొరేటర్ లావణ్య**

అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్‌లో ఏమైన ప్రభుత్వ ప్రారంభోత్సవాలు ఉంటే ఒక రోజు ముందుగానే అధికారులు తెలియజేయవలిసి ఉంటుందని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. అలా కాకుండా రేపు ప్రారంభోత్సవాలు ఉంటే రాత్రి 7, 8 గంటలకు ఫోన్‌చేసి ఉదయాన్నే ప్రారంభోత్సవాలు ఉన్నాయని తెలియజేస్తే ముందుగా ఇతర అపాయింట్‌మెంట్‌లు వదులుకోవాలిసి వస్తుందని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఒక వేళ డాక్టర్ వద్దకు వెళ్ళాలనుకుంటే పరిస్థితి ఏమిటని, డాక్టర్ వద్దకు వెళ్ళాలా, లేక ప్రారంభోత్సవానికి వెళ్ళాలా? అని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి సమస్యలను రావద్దని గతంలో పలుమార్లు అధికారులకు తెలియజేయడం జరిగిందని, దీని వెనుకాల ఎవరూ నడిపిస్తున్నారో తనకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా, ఒక మహిళగా చిన్న వయసులోనే కార్పొరేటర్ అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తాం : జంపనప్రతాప్



మట్‌పోర్ట్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జంపనప్రతాప్, ఉప విద్యా శాఖ అధికారి బాలునాయక్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లోని వివిధ పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం 3వ వార్డు మట్‌పోర్ట్‌లోని ప్రభుత్వ పాఠశాలను జంపనతో పాటు ఉప విద్యాశాఖ అధికారి బాలు నాయక్‌లు సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఆయన దృష్టికి తెచ్చారు. వాటి పరిష్కారానికి తమవంతు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్మీ డెంటల్ కార్ప్స్ 72వ వార్షికోత్సవం



కేకును కట్ చేస్తున్న కల్నల్ పాండ

అల్వాల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఆర్మీ డెంటల్ కార్ప్స్ 72వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జంటనగరాలలోని మిలటరీ డెంటల్ సెంటర్లు ఉత్సవాలను జరుపుకున్నాయి. సికింద్రాబాద్ గాఫ్‌లైన్ సెంటర్ వద్ద కల్నల్ బిపి పాండ కమాండింగ్ ఆఫీసర్ మిలటరీ డెంటల్ కళాశాల కేకును కట్ చేయగా ఇతర అధికారులు సిబ్బంది ఉత్సవంలో పాలు పంచుకున్నారు. సైనిక సిబ్బందికి ఉత్తమమైన డెంటల్ సేవలకు గాను 1941లో విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సర్వీసులో ఉన్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు మాజీ సైనికోద్యోగులకు ఆర్మీ డెంటల్ కార్ప్స్ సేవలను అందిస్తోంది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇండోర్ అవుట్ డోర్ క్రీడలుతో పాటుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఉత్తములుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెట్లకొమ్మలను తొలగించుటకై బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారు లు పత్రికా ప్రకటనలో తెలిపారు. 11కేవీ వోల్వోఫీడర్ పరిధిలోని సాయి అనురాగ్ కాలనీ, కావ్యా అవెన్యూ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. అదే విధంగా 11కేవీ వికాస్ ఫీడర్ పరిధిలోని వికాస్ పబ్లిక్ స్కూల్, సూర్య స్కూల్, ఎన్ఆర్ఐ స్కూల్, విష్ణు కృప డెవలపర్స్, టెక్నోపోలిస్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

## భవనంపై నుంచి జారి పడి కూలీ మృతి

చార్మినార్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పాతబస్తీలో ప్రమాదవశాత్తు ఓ కూలి భవనంపై నుంచి కిందికి జారి పడి మృతి చెందిన సంఘటన డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరరావు కథనం ప్రకారం.. యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన షేక్ పాషా (34) భవనాలకు రంగులు వేసే కూలిగా పని చేస్తున్నాడు. దారుషిఫా ప్రాంతంలోని నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న అక్బరుద్దీన్ షరీఫ్ మున్వర్‌కు చెందిన భవనానికి మంగళవారం పెయింట్ వేస్తున్నాడు.ప్రమాదవశాత్తు భవనం పై నుంచి షేక్ పాషా జారి పడి పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు.ఈ సంఘటనలో షేక్ పాషా సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.




మెగా రక్తదాన శిబిరం పోస్టర్‌ను మంత్రి కెటిఆర్‌ఆర్ చేతులమీదుగా ప్రారంభిస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు ముజీబ్ హుస్సేన్

## రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సీఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య**

ధర్నాచౌక్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ ఓర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ (సీఐటియూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై వీరయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణమే కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటుచేయాలని మోటార్ వాహన చట్టం 2019 ని సవరించాలని, కేరళ తరహా సవారి యాప్‌ను మన రాష్ట్రంలో కూడా నడపాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు అజయ్‌బాబు, పి.శ్రీకాంత్, ఎం.వెంకటేష్, ఉపేందర్ మరియు రవాణా రంగ కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఉన్నత విద్యామండలి చైర్మన్



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మొక్కను అందజేస్తున్న విద్యార్థులు

తార్నాక, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి విద్యా నైపుణ్యాలను పరస్పరం మెరుగు పరుచుకునేందుకు జపాన్‌కు చెందిన షిబౌరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్ఐటీ)తో ఓ.యూ పరస్పరం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ మేరకు జపాన్ టోక్యోలోని షిబౌరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఐటీ) సుకురా సైన్స్ ప్రొగ్రామ్(ఎస్ఎస్‌పి)లో పాల్గొనాల్సిందిగా ఓ.యూ వైస్ చాన్సలర్‌ను ఆహ్వానించింది. జపాన్ ఆహానంలో బాగంగా సుకురా సైన్స్ ప్రణాళికలో భాగంగా 10 మంది ఓ.యూ విద్యార్థులతో పాటు ఓ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, విద్యార్థి సంక్షేమ వ్యవహారాల డీన్ ప్రొ. రాజేంద్ర నాయక్‌లు జపాన్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 9 నుంచి 15 వరకు జపాన్‌లో పర్యటించనున్న విద్యార్థి, అధ్యాపకుల బృందంతో పాటు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి, ఓ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రణాళికా సంఘం చైర్మన్ బోయిన పల్లి వినోద్‌కుమార్‌లను వేరువేరుగా కలిసి జపాన్ పర్యటనకు సంబంధించిన విషయాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా విసిని మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ నిరంకుశ విధానాల వల్లనే ప్రజాస్వామ్య విలువలకు ముప్పు

**ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్**




అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ నిరంకుశ విధానాలవల్ల దేశంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు ఏర్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. హిట్లర్, ముస్సోలినీల నిరంకుశ ప్రభుత్వాలు అంతమైపోయి శతాబ్ధం గడిచిన తరువాత ప్రపంచం మరోసారి మోదీ వంటి నిరంకుశ నాయకుల ఎదుగుదలను చూస్తుందని ఆయన అన్నారు. మోదీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అనేక మంది ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ప్రదర్శనలో ఆయన ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తు ఫెడరల్ వ్యవస్థను దుర్వినియోగపరుస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బిజెపి పాల్పడుతన్నదని ఆయన ధ్వజమెత్తారు. 2014 నుంచి నేటి వరకు బిజెపి మురికి, అవినీతి రాజకీయాలకు బిజెపియే రారాజని దుయ్యబట్టారు. కోర్ కమిటి సభ్యుడు బుర్రా రాముగౌడ్ మాట్లాడుతూ బిజెపి మోసాలను గమనించిన ప్రజలు ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ మేయర్ ఎన్నిక అడ్డుకునేందుకు బిజెపి కుట్రపన్నిందన్నారు. ఈ ప్రదర్శనలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఆఫస, గఫ్ఫార్, రమేష్, శ్రీనివాస్, జావిద్, పవర్ పురు షోత్తం, పరీక్షణ్ పాల్గొన్నారు.

## కాళికానగర్‌లో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాళికానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు కేంద్రంను ప్రారంభిస్తున్న కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేటర్ సాగర్‌గౌడ్‌లు

నార్సింగి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాళికానగర్ ప్రభుత్వ పాఠశాలలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ సాగర్ గౌడ్‌లు కంటి వెలుగు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే 15.రోజుల పాటు ఈ కేంద్రంలో నిష్ణాతులైన కంటి వైద్య నిపుణులు ఉచితంగా పరీక్షలు చేసి, అవసరమైన వారికి కళ్ల అద్దాలు కూడా పంపిణీ చేస్తారని, ఈ అవకాశంను స్థానికులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది కళ్ళను పరీక్షించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఈ మంచి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు. 10.ఏళ్లు పూర్తయిన ప్రతీ ఒక్కరూ ఏడాదికి రెండు సార్లు కచ్చితంగా తమ కంటిచూపును పరీక్షిం చుకోవాలన్నారు. గ్లూకోమా వ్యాధి చాలా ప్రమాదకరమైందని, సకాలంల గుర్తించి దానికి సరైన చికిత్సను తీసుకోవాలని లేదంటే శాశ్వతంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఈ కంటి వెలుగు కేంద్రంకు వచ్చి తమ కళ్ల చూపును పరీక్షించుకోవాలని సూచించారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుల భేటీ


సమావేశమైన జనసేన పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యనిర్వహకులు నడిగడ్డ నాగేంద్రబాబు ఆధ్వర్యంల ఓ కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్‌గౌడ్‌ని మంగళవారం కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ పోటీ చేయటానికి సిద్దమైన తరుణంలో ఈ భేటి ప్రాముఖ్యతను సంతరించుకుంది. కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ బలోపేతానికి వివిధ రకమైన కార్యచరణను సిద్ధం చేయడం కోసం నేతలు చర్చించారు. జనసేన పార్టీ నాయకుల భేటీలతో నియోజకవర్గంలోని జనసేన పార్టీ క్యాడర్ ఆక్టివ్ చేయడం జరుగుతుందనీ రానున్న రోజుల్లో కూకట్‌పల్లిలో జనసేన పార్టీ పోటీ చేస్తే కూకట్‌పల్లి నియోజకవర్గం రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం ఎంతగానో కనిపిస్తుందనీ వారు అభిప్రాయపడ్డారు. ఈ యొక్క భేటీలో జనసేన పార్టీ పర్యవేక్షకులు దామోదర్ కెపిహెచ్‌పి డివిజన్ అధ్యక్షులు కొల్లా శంకర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పోలిశెట్టి సురేంద్ర, మూసాపేట డివిజన్ జనరల్ సెక్రటరీ పండుగ సూర్య, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు త్యాగాలను విస్మరిస్తున్న కాంగ్రెస్


మల్లు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా, దేశంలో ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మల్లు అనంతరాములు చేసిన త్యాగాలను కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం విస్మరించడమంటే దళిత వర్గాల నేతలను చిన్న చూపుచూడటమేనని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఓల్డ్ ఎమ్మెల్యేలో ఏర్పాటు చేసిన స్వర్గీయ మల్లు అనంతరాములు 33వ వర్ధంతి సభలో భారతీయ ప్రజా సంఘాల చైర్మన్ గోల్లపల్లి దయానందరావు, భారతీయ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మల్లు శివరాం తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దళిత, బడుగు బలహీన వర్గాల ఓట్లు చీలకుండా మల్లు పటిష్టం చేశారని గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతాల కోసం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఆయన నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ విస్మరించడం సమంజసం కాదని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు ఎ.రవిబాబు, పాశం రాజేంద్రయాదవ్, నూనెకోటి, ఎం.నర్సింగ్‌రావు, సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు పోకల కిరణ్ కుమార్, ఐలయ్య, రాష్ట్ర మహిళా విమోచన సమితి అధ్యక్షురాలు చిత్రశేఖర్, కార్యదర్శి కె.అశాలత, ఎం.జి.సుజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు మల్లు అనంతరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఒయూ విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**ఐక్య విద్యార్థి సంఘాల నేతలు**


మాట్లాడుతున్న ఐక్య విద్యార్థి నేతలు

తార్నాక, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఓ.యూ విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని పలువురు ఐక్య విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ.యూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉన్నత విద్యను దూరం చేయాలని విసి ప్రొ.రవీందర్ యాదవ్ చూస్తున్నారని ఆరోపించారు. పీహెచ్‌డీ ప్రవేశాల్లో కులాల వారీగా డిపార్ట్‌మెంట్లలో ఎన్ని కాళీలు ఉన్నాయని విద్యార్థులు అడుగుతున్నా అధికారులు చెప్పడంలేదని పైగా తమపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. యూజీసీ నిబంధనల ప్రకారం పిహెచ్‌డీల ప్రక్రియను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థివ్యతిరేక కార్యక్రమాలకు విసి పాల్పడుతున్నారని ఆయపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా బంద్‌లో పాల్గొన్న విద్యార్థులపై కూడా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు శరత్‌నాయక్, బైరి నాగరాజ్, తిరుమలేష్, విజయ, బోనాల నగేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టిస్తున్న బీఆర్ఎస్ బడ్జెట్

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**


సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టిస్తున్న బీఆర్ఎస్ బడ్జెట్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయి బాబా ఆరోపించారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే లేదని, ఉపాధి రూపకల్పనకు ఎటువంటి కేటాయింపులు లేవని మండిపడ్డారు. కేవలం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఎమ్మెల్యేలు కమీషన్లు దండుకునేందుకు అస్కారం కల్పించేందుకు దళితబంధుకు నిధులు పెంచారు తప్ప దళితుల కోసం కాదని అన్నారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, వైద్య రంగానికి అరకొర నిధులు కేటాయించి, ప్రజారోగ్యం గాలికి వదిలేశారని, డబుల్ బెడ్‌రూం కు ఊసే లేదని ధ్వజమెత్తారు. రైతు సర్కార్ అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ రైతుల ఋణ మాఫీ కోసం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించటం లేదని విమర్శించారు. ఈ బడ్జెట్ కేసీఆర్ కుటుంబ సభ్యులకు, అనునాయులకు లబ్ది చేకూర్చే బడ్జెట్ తప్ప బలహీన వర్గాలకు, పేదలకు ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జోగిందర్ సింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ

చార్మినార్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల క్రీడలు,లలిత కళలు,సాంస్కృతిక పోటీలలో భాగంగా మంగళవారం వివిధ అంశాలలో పోటీలు జరిగాయి.ఇందులో భాగంగా సాంస్కృతిక పోటీలైన నృత్యం, జానపద నృత్యం, వన్ ఆక్ట్ ప్లే,సాహిత్య పోటీలైన ఉపన్యాస పోటీలు,సృజనాత్మక పోటీలైన రంగోలి పోటీలను వ్యవసాయ కళాశాల విద్యార్దులకు నిర్వహించారు. మంగళవారం పలు వ్యవసాయ కళాశాలలకు చెందిన విద్యార్దినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. 8వ తేదీతో ఈ అంతర్ కళా శాలల క్రీడలు,లలిత కళలు, సాంస్కృతి పోటీలు ముగియనున్నాయి.

## బడ్జెట్ అంతా అంకెల గారడీ

సైఫాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి సామాజిక వర్గాల సంక్షేమ రంగాలకు చేసిన కేటాయింపులు అంకెలగారడీ అని దళిత బహుజన పార్టీ ఆరోపించింది.

## ఘనంగా రాంభాయ్ అంబేద్కర్ జయంతి


జయంతి వేడుకలో నేతలు

అల్వాల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రాంభాయ్ అంబేద్కర్ జయంతి వేడుకను టిజెఎస్ ఘనంగా ఆధ్వర్యంలో జరిగింది. గోల్నాక అల్వాల్ కార్యాలయం వద్ద రాంభాయ్ చిత్ర పటానికి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి దయాకర్‌తో పాటుగా ఇతర నేతలు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు రవికుమార్ కిష్టపల్లి విష్ణు మారుతి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే

## హాత్ సే హాత్ జోడో యాత్ర

**సత్యంశ్రీరంగం**

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని సమస్యలను పరిష్కరించేదుకు కాంగ్రెస్ పార్టీ యాత్ర ప్రారంభించిందని టిపిసిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 2వ రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర బాలానగర్‌లోని సాయినగర్, నవజీవన్‌నగర్, వినాయక్‌నగర్, గీతనగర్ సెయింట్ మార్టిన్ స్కూల్ నుంచి హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కొనసాగింది. ఇంటింటికి రాహుల్‌గాంధీ సందేశాన్ని, బిఆర్ఎస్ వైఫల్యాల కర పత్రాలను సత్యంశ్రీరంగం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్ధేశ్యాలను ప్రతీ ఒక్కరికీ తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది, ప్రస్తుతం అధికార పార్టీ ఏం చేస్తుంది, మనం ఏం కోల్పోతున్నాం వంటి విషయాలను వెల్లడించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఏం చేస్తుంది అనే విషయాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, నాగిరెడ్డి, మధుమోహన్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ప్రాభవం-శివశక్తి వైభవం పేరుతో శివశక్తి, భక్తి సంగీత నృత్య కార్యక్రమాలు


కళాకారులను సత్కరిస్తున్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

చిక్కడపల్లి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: శివరాత్రి ప్రాభవం-శివశక్తి వైభవం పేరుతో శివశక్తి, భక్తి సంగీత నృత్య కార్యక్రమాలు మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మోహన్ ట్రస్ట్ అధినేత పిఎంకె.గాంధీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు ఆధ్యా త్మిక వాతావరనం ఉట్టిపడే విధంగా లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై ఆచార్య మాధవరావు, లలిత, కె.రాధిక, ఎం.విజయలక్ష్మి తదితరులను సత్కరించి అభినందించారు. అభినయ శిఖామణి ప్రొఫెసర్ జిఎం.శ్రీదేవి, కళాకారిణి గాయత్రి ఆధ్వర్యంలో 'అభినయ కౌశలం' నాటక ప్రదర్శన అద్భుతంగా సాగింది. వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత వైఎస్.రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో భక్తిసంగీత మకరందం కార్యక్రమం ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మైన్స్ డైరెక్టర్ బిఆర్‌వి.సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

### బిజెపి పర్యావరణ విభాగం జాయింట్ కన్వీనర్‌గా వేణుగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ పర్యావరణ విభాగం మహంకాళి సికింద్రా బాద్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బాగ్‌లింగంపల్లికి చెందిన ఆర్.వేణు గోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ విభాగం పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.శ్యామ్ సుందర్‌గౌడ్ నియామకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పర్యావరణ విభాగం రాష్ట్ర కన్వీనర్ సి.పార్ధసారథి, పార్టీ రాష్ట్ర నాయకులు సికె.శంకర్, ముషీరాబాద్ నియోజకవర్గం పార్టీ కన్వీనర్ రమేష్‌రామ్ తదితరులు పాల్గొన్నారు. తన నియామకానికి కృషిచేసిన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి


రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో మార్కెట్ డైరెక్టర్ నారాయణను సన్మానిస్తున్న బస్తీ పెద్దలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న బత్తుల నారాయణకు బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమించడం అభినందనీయమని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. మార్కెట్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభకు టీ.ఎన్. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బస్తీలో నివాసం ఉంటున్న వారికి ఇంత వరకు నామినేటెడ్ పోస్టు దక్కకపోవడం విచారకరమన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్నల సహాయ సహకారాలతో నారాయణ సేవలను గుర్తించి డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బస్తీ నాయకులు నారాయణకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు రౌతు రాజయ్య, ఎన్.అంజయ్య ముదిరాజ్, ఎస్.రాము, తాటికాయల యేసురత్నం, పంగ రాజయ్య, చిన్న వీరయ్య, పరశరామ్, నర్సింగ్,రవి, స్వామి సీనియర్ జర్నలిస్టు ఇప్పల రాములు పాల్గొన్నారు.

## 9న నాట్యగురువు కళాకృష్ణకు బుర్రా సుబ్రమ్మాణ్యశాస్త్రి నృత్యపురస్కారం

నాంపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత రంగస్థల ప్రయోక్త బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి పేరిట ఏర్పాటు చేసిన నృత్య పురస్కారాన్ని ప్రముఖ ఆంధ్రనాట్య గురువు కళాకృష్ణకు బహూకరించనున్నట్లు బుర్రా సుబ్రహ్మణ్యంశాస్త్రి కళాపీఠం రేవతి రామకృష్ణ, భాగిశాస్త్రిలు మంగళవారం మీడియాకు తెలియజేశారు. ఈ నెల 9 గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వరరావు పాల్గొని విశిష్ట అతిథులుగా పాల్గొనున్న రంగస్థల ప్రముఖులు సుబ్బరాయశర్మ, డి.ఎస్.ఎన్.మూర్తి, నాట్యగురువు భాగవతుల సేతురాం తదితరులతో కలిసి నాట్యగురువు కళాకృష్ణను ఘనంగా సత్కరించి బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి నృత్య పురస్కారం ప్రదానం చేస్తారని, స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులచే ప్రపుల్ల సుందర్ దర్శకత్వంలో స్వరసామీప్యం ప్రదర్శిస్తారని రామకృష్ణ, భాగిశాస్త్రిలు వివరించారు.

## శంకుస్థాపన చేయకుండా వెను తిరిగిన మంత్రి

**బిఆర్ఎస్ నాయకులు, అధికారులపై ఆగ్రహం**


స్తంభాలకు వేలాడుతున్న శిలాఫలకం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 7 ప్రభాత వార్త: అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫ లకాన్ని శంకుస్థాపన చేయకుండానే విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెనుతిరిగారు. సరూర్‌నగర్ డివిజన్లోని పలు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమా లకు శంకు స్థాపన చేసిన మంత్రి స్థానిక గ్రామంలో రోడ్డు పనుల కు శంకుస్థాపన చేయాల్సి ఉండ గా మంత్రి అక్కడికి చేరుకున్నారు. అయితే శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాన్ని రెండు విద్యుత్ స్తంభాలకు వైర్లతో బిగించి వేలాడదీశారు. సమాచారం తెలిసిన మంత్రి అక్కడికి చేరుకొని శంకుస్థాపన చేయకుండానే అధికారులు, స్థానిక బిఆర్ఎస్ నాయకు లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలకాన్ని కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శిలాఫలకాన్ని అలాగే వేలాడదీ స్తారా.. మీరు ఏం చేస్తున్నారని అంటూ పార్టీ నాయకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాన్ని సురక్షితంగా ఏర్పాటు చేయడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం అంటూ మంత్రి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మంత్రి వెళ్లిపోయిన వెంటనే జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది అక్కడికి చేరు కొని వైర్లతో వేలాడుతున్న శిలాఫలకాన్ని తొలగించారు.

### తెలుగు భాష, సంస్కృతి, కళలను సజీవంగా ఉండేలా పరిరక్షించుకోవాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తెలుగు భాష, సంస్కృతి, కళలను సజీవంగా ఉండేలా పరిరక్షించుకోవాల్సిన ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. స్వర్ణోత్సవ బే ఏరియా తెలుగు అసోసియేషన్(బాటా)కు అంతర్జాతీయ తెలుగు సారస్వత సాంస్కృతిక సంస్థ(ఇట్క్లా) అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. తెలుగు భాషను పరిఢవిల్లాలనే ఉద్దేశ్యంలో ఈ పురస్కారాన్ని ఇట్క్లా అమెరికా కార్యనిర్వాహక అధ్యక్షుడు కలవెండి కెఎస్.మూర్తి ఆ సంస్థ ప్రతినిధులకు అందించారని ఇట్క్లా అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు వివరించారు. ఈ కార్యక్రమంలో బాటా సంస్థ అధ్యక్షుడు హరినాథ్ చికోటి, ఉపాధ్యక్షుడు కొండల కొమరగిరి, కార్యవర్గసభ్యులు విజయ ఆసూరి, వీరు ఉప్పల, ప్రసాద్ మంగిన, కరుణ్ వెలిగేటి, కల్యాణ్ కట్టమూరి, శిరీష బత్తుల, శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, తానా సంస్థ కార్యదర్శి సతీష్ వేమూరి, తానా ప్రతినిధులు రాం తోట తదితరులు పాల్గొన్నారని ధర్మారావు వివరించారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్


షాదీముబారక్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కోరారు. నియోజక వర్గ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. షేక్‌పేట్ మండల పరిధిలో షాదీముబారక్ చెక్కుల లబ్ధిదారులకు మంగళవారం ఎస్.ఎస్.ఫంక్షన్ హాల్‌లో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగిందని వివరించారు. ఏ ఒక్కటి పెండింగ్ లో లేవన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 80 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో స్థానిక మజ్లిస్ నాయకులు షేక్‌పేట్ మండల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో యువకుడి దారుణ హత్య

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి, 7 ప్రభాతవార్త : ఆటో నడుపుకుంటూ వెళుతున్న ఓ యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు కళ్ళలో కారం కొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన అయాజ్ అలియాస్ అబ్బు(28) సోమవారం రాత్రి 10 గంటల సమయంలో నవాబ్ సాహెబ్ కుంట ప్రాంతానికి వచ్చి తిరిగి వెళుతుండగా దారిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి కళ్ళలో కారం కొట్టి, కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న అయాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఫలక్‌నుమా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అయాజ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయాజ్‌పై కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడని విచారణలో తెలిపారు. పాతకక్షల కారణంగానే హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

### ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి: శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్‌కు చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I Praveen Kumar Kothari Father of Priyansh I am Changing My Minor Son's Name From Priyansh To Priyansh jain For All Purpose R/o. 4-4-899 to 901, Shetrunjay Residency, Sultan Bazaar, Nampally, Hyd-95.

★ I Praveen Kumar Kothari Father of Tanmay I am Changing My Minor Son's Name From Tanmay To Tanmay Jain For All Purpose R/o. 4-4-899 to 901, Shetrunjay Residency, Sultan Bazaar, Nampally, Hyd-95.

★ I, Pandurang Dixit S/o.Narayan Dixit R/o. 3-4-823/101, Rajendra Nagar, Kachiguda, Hyd-27. Changed My Name from Pandurang Narayan Dixit to Pandurang Dixit for All record Purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
EE, డివిజను-29, సికింద్రాబాద్, GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.46/EE-Div-29/SBZ/GHMC/2022-23, తేది: 06.02.2023, పని పేరు: సికింద్రాబాద్, SBZ, GHMC యందు పరద నీటీ కాలువ నిర్మాణం, CC రోడ్డు వేయుట, క్యారేజి వే మరియు ఫుట్‌పాత్‌ల మధ్య ఖాళీలను నింపుట, మెట్లకు మరమ్మతులు 10 నెం.లు, అంచనా విలువ/ECV రూ.లక్షలలో: 227.95, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ/చివరి తేది మరియు సమయము: 08.02.2023న మ.1.00 గం.ల నుండి 14.02.2023న మ.1.00 గం.లు, అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజను-29, GHMC, సికింద్రాబాద్, సెల్ నెం.9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం https://www.tender.eprocurement.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC
DIPR.No.12289-PP/CL/Advt/1/2022-23, తేది: 07.02.2023



**IN THE COURT OF HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT:: HYDERABAD**

**O.S.NO. 3780 OF 2022**

**BETWEEN:**
**Union Bank of India Ramkote Branch, Hyderabad, Rep. By its Branch Manager ...PLAINTIFF**
**AND**
**K.Sandeep S/o. K.Bhagvath ..DEFENDANT**

**To,**
**K.Sandeep, S/o. K.Bhagvath, Aged about: 30 years, Occ:Business, R/o. H.No.14-4-494, Puranapool, Hyderabad, Telangana State-500006. ...DEFENDANT**

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 3780 of 2022 for Recovery of Money and the matter stands posted on 09/03/2023 for your appearance.

You are Concerned are hereby required to appear in this court in person or by a pleader on 09/03/2023 at 10.30.a.m. failing which the matter would be decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
**M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO**
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040
Email: mvsprasad.advocate@gmail.com

**IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT:: HYDERABAD**

**O.S.NO. 2231 OF 2019**

**BETWEEN:**
**Union Bank of India Somajiguda Branch, Hyderabad, Rep. By its Branch Manager ...PLAINTIFF**
**AND**
**Anagondi Venkatesh S/o. A.Durga Rao ...DEFENDANT**

**To,**
**Anagondi Venkatesh, S/o.A.Durga Rao, Age: 32 years, Occ: Driver, R/o.H.No.2-2-1055/69, Bagh-Amberpet, Ramakrishna huts, Amberpet, Hyderabad -500 013, Telangana State ..DEFENDANT**

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 2231 of 2019 forRecovery of Money and the matter stands posted on 09/03/2023 for your appearance.

You are Concerned are hereby required to appear in this court in person or by apleader on 09/03/2023 at 10.30.a.m. failing which the matter would be decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
**M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO**
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040
Email: mvsprasad.advocate@gmail.com

**IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-Cum-V ADDITIONAL METROPOLITAN MAGISTRATE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT, At LB Nagar**
**O.S. NO: 2601 OF 2022**

Between:
**BARRISHETTY BHAGYAMMA&3 OTHERS ...Plaintiffs 1 to 4**
And
**1. THE TAHSILDAR,** MEDIPALLY MANDAL
**2. ALL CONCERNED ...Defendants 1& 2**

That the above-named plaintiffs filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of deceased Late who died intestate 03.05.2019 Against you and another, said suit is posted on 21.02.2023 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 21.02.2023 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

**SCHEDULE OF PROPERTY:**
All that the open land of plot bearing no. 16/part, in survey no.149/part & 150/part, admeasuring area 200.00 square yards, equivalent to 167.2 square. Meters, situated at Peerzadi guda Village and Grampanchayat, Medipally mandal (then Ghatkesar mandal), Medchal-Malkajgiri district (then Rangareddy district), Within the jurisdiction of the Sub-Registrar Uppal and bounded by: North: Plot no.17, South: Plot No.16/part, East: Plot no.6, West: 25' wide Road.

//By Order of the court//
**Y BHARATH, Advocate**
Ho.No: 2-81/59/43 Dwarakanagar Phase-1, Chengicherla, Hyderabad 500098, **Ph: 9618214652, Email: ybharath716@gmail.com**

**IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**I.A. No. 398 of 2022**
**In**
**O.S. NO: 669 of 2018**

Between:
**Puran Singh,** Rep. by GPA Holder ...Petitioner/Plaintiff
And
**1. Smt. K. Shoba Bai**
**2. Smt. May Devi**
**3. Mr. V. Ravi Kumar**
**...Respondents/Defendants**

**NOTICE**

To,
**K. Ravi Kumar** S/o Late K. Ramesh, Aged about 30 years, Occupation: Business, R/o H.No. 13-3-1050/19/1, Police Colony, Jiyaguda, Hyderabad, T.S.

Please take notice that the above named petitioner has filed a petition U/o.22 Rule 4 of CPC, and the same is posted to 14.02.2023.

You are hereby directed to appear before the above court on 14.02.2023 at 10:30 A.M., in person or through pleader, failing which the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
**Sd/- SYED ALTAF MEHDI**
**Advocate**
H.No.18-14-149/B/1/2, G.M. Nagar, Kanchan Bagh, Hyderabad-500058
**Cell: 9849098562**

**IN THE COURT OF HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. METROPOLITAN MAGISTRATE: AT: L.B.NAGAR**
**O.S.NO.22 OF 2022**

**Between:**
G.Chandra Sekhar Goud **...Plaintiff**
**AND**
Mohamed iqbal ali and others **...Defendants**

1. Mohamed Iqbal Ali S/o.Shaik Hadi, Aged about 60 years, Occ: Business, H.No.17-1-247, Santosh Nagar, Uppuguda, Hyderabad.
2. K.Suresh, S/o.K.Satyabhushana Chari, Aged about 43 years, Occ: Business, R/o. H.No.6-6-584/1, Railway Gate, Khairatabad, Hyderabad.
3. Kandhula Srinivas Reddy, S/o. K.Obi Reddy, Aged about 48 Years, Occ: Business, R/o. Plot No.94, Venkatadri Town Ship, Chowdariguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.

Defendant No.1,3 and 5 please take notice that the plaintiff has filed suit against the said defendants herein seeking relief of Perpetual Injuction bearing O.S.No.22 of 2022 on the file of II ADDL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. METROPOLITAN MAGISTRATE at L.B. Nagar and the Hon'ble court was pleased to posted the aforesaid suit on 13-02-2023 for your appearance upon failure to appear the suit shall be proceeded accordingly and determined in your absence. hence this notice.

**Sd/-Syed Abdul Saleem**
**Shaik Munny Begum**
**Shaik Jilani**
**Advocates**
Off: Human Rights Organisation 8-255/1, Road No.9, New Vivekananda Nagar, Chintal, Hyderabad-500054.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that my client **Sri. RAMESH LAKSHMI NARAYAN CHANDEKAR, S/o. LATE. CHANDEKAR LAKSHMINARAYAN,** aged about 60 years, Occ: Business, Residing at Plot No.289/290, Balamrai Co-Op Housing Society, Near Hanuman Temple, Mahendra Hills, Marredpally, Secunderabad- 500026, has lost his Original Link Document/s.i.e., original Sale Deed which is in the name of **Sri. ANAGANTI SATYANARAYANA GOUD, S/o. LATE. HANMANDLA GOUD,** bearing Sale Deed Doct.No.8033 of 2007, dated 19-12-2007, duly registered in the office of the Sub-Registrar Malkajgiri and also lost Original 10th Page (Last Page) of Sale Deed (Link Document) Doct.No.2357/2013, dated 26-6-2013, registered at SRO Malkajgiri, pertaining to his Property bearing Residential Flat No.302, in Third Floor of "Srinivasa Apartments", with a planth area of 880 Sq.Feet, (Including common areas) and car Parking area of 80 Sq.Feet, bearing Municipal No. 30-266/50/G2, on Plot No.50, in Survey No.334, along with undivided share of land 20 Sq.Yards of 16.72 Sq.Mtrs, (Out of 373 Sq.Yards) situated at VENKATESHWARA NAGAR COLONY, under GHMC Malkajgiri Circle, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, bounded by **North:** Open to Sky, **South:** Flat No.301, **East:** Corridor & Lift, **West:** Open to Sky. Therefore the founder of the said document/s is requested to return the said document/s to my client and further the General Public may be cautioned not to deal with the said Property, if any one to do so my client will not be responsible for any costs and consequences arising thereof and further he has reserved his right/s to take appropriate legal action against the responsible person/s who may involve my client's above said property in any kind of transaction in my clients absence and without his consent.

**Sd/- P.SUNDER RAJU, B.A.LLB.**
Advocate
Off:29-507, Vinayak Nagar, Neredmet, R.R.Dist-56, **Cell:9989359871**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 575 of 2021**

Between:
N.Satyamma **...Plaintiff**
**AND**
N. Srinivasulu and others **...Defendants**

To,
Nooru Siri, D/o. N.Satish Kumar, Aged about 12 years, rep by her Guardians Def No. 5 and 12,Occ: Student, R/o. H.No.1-6-202/8/A/3, Bapujinagar, Musheerabad, Hyderabad. **... Respondent No. 11**

Mrs. Meenamma, W/o. Narayana, Aged about 80 years, Occ: Housewife R/o. 5-6-1, Dayaraguda Lane 1, Opp.IDL Lake, Kukatpally, Hyderabad. **...Respondent No. 19**

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff seeking Partition and Separate Possession. The Hon'ble Court has posted the above said matter on 14.02.2023 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above mentioned court on 14.02.2023 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

**(By Order of Hon'ble Court)**
**Sd/- ASHISH SAMAT**
Advocate
Plot No.6, H.No.1-8-91/14 First Floor, Above Dr. Mahesh's Office, Jawahar Nagar, P.G. Road, Secunderabad 500009
**Ph +919885085951**

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి : మంత్రి సబితారెడ్డి



అభివృద్ధి పనుల శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ నరసింహపురికాలనీలోని సాయి సంజీవిని హాస్పిటల్ లైన్‌లో సిసిరోడ్డు, భగత్‌సింగ్‌నగర్ ఫేస్ 2లో సిసి రోడ్, జైస్వాల్‌కాలనీలో రూ.1.86కోట్ల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు అభివృద్ధి పనులకు మంగళవారం మంత్రి సబిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. దేశంలోఎక్కడాలేని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు దళితబంధు, కంటివెలుగు లాంటి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.సరూర్‌నగర్‌డివిజన్‌లో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. డివిజన్‌లో మౌలికవసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ హరికృష్ణయ్య, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, ఎస్కే. సాజీద్, సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ అనితదయాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వృద్ధుల సమస్యలు తెలుసుకున్న మంత్రి సబిత**

అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితఇంద్రారెడ్డిని పలువురు బస్తీవాసులు కలిసి సమస్యలు వివరించారు. వృద్ధులు మహిళలు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. అందుకు మంత్రి సబిత సానుకూలంగా స్పందించారు. పలువురు మంత్రికి వినతి పత్రాలను కూడా అందజేశారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## కారిడార్లను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు



మోడల్ కారిడార్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్సీ పంకజ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న మోడల్ కారిడార్లను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. పనులను వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఎస్.పంకజ, సిటీ ప్లానర్ ప్రసాద్‌రావు,అధికారులు వి.అశోక్‌రెడ్డి, రాజ్‌కుమార్, బి.సురేందర్‌రెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ మారుతిదివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములు కావాలి : లచ్చిరెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల్లో నాణ్యతపాటించి, సకాలంలో పనులుపూర్తి చేయాలని బిఎన్ రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను డిఇ దామోదర్‌రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాలనీఆసులు భాగస్వాములు కావాలన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు ప్రత్యక్షంగా పనులు పన్యవేక్షించి కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యరకమంలో ఎఇ రాకేష్, జలమండలి మేనేజర్ శ్రీ వెన్నెల, రవీందర్, గోపాలకృష్ణ, నర్సింహ్మారెడ్డి, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ సుజాతనాయక్



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

**సైదాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** హస్తినాపురం డివిజన్‌లోని సమస్యలన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్ అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మంగళవారం గోకుల్ ఎన్‌క్లేవ్‌లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. టిఎన్ఆర్ అపార్ట్‌మెంటు పక్క నుంచి యుజిడి లైన్ వేయాలని కాలనీ అధ్యక్షుడు కాయితి జగన్మోహన్‌రెడ్డి కార్పొరేటర్‌ను అడుగగా ఎమ్మెల్యే సహకారం తో త్వరలోనే యుజిడి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. సిసి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అశోక్‌రావు, స్వాతి, జంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి వ్యవస్థ పనుల పరిశీలన



మురుగునీటివ్యవస్థ పనులను పరిశీలిస్తున్న డివిజన్ నాయకులు

**నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని వినాయక్‌నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు తులసి సురేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్‌లో జరుగుతున్న మురుగునీటి వ్యవస్థ పనులను ఆయన మంగళవారం డివిజన్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీటి కారణంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల పరిష్కారంకోసం ఎమ్మెల్యే నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలక్రిష్ణ, ప్రభాకర్, పాషాభాయ్, బాల్‌రాజ్, అజయ్, ఉమేష్, బాపు, శ్రీనివాస్, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు ఆపన్న హస్తం సిఎం సహాయ నిధి : ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

**మలక్‌పేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఎమ్మెల్సీ నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధినుండి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందన్నారు. పేద ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నివర్గాలప్రజల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన : మేయర్ దుర్గ



పనులు ప్రారంభిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 8వడివిజన్‌లో రూ.3లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కీసర హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇ గోపినాథ్, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రనగర్‌లో అభివృద్ధి పనులు : శాంతి శేఖర్



స్థానికులతో సమస్యలను తెలుసుకుంటున్న శాంతిశేఖర్

**నాచారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ అశ్వాద్దామరెడ్డి వీదిలో కొనసాగుతున్న రోడ్డు పనులను స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు శాంతి సాయిజన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంచినీటి పైపులైన్లు వేసిన తరువాతనే నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టాలని స్థానికులు వారిని కోరారు. చాలా సంవత్సరాలక్రితం వేసిన పైపు లైన్లు కావడంతో మంచినీటి ప్రెషర్ స్లోగా వస్తుందని స్థానికులు వారికి ఫిర్యాదు చేశారు.ప్రజల కోరికమేరకు ముందుగా మంచినీటి పైపులు మార్చిన తరువాతనే రోడ్డును వేయాలని జలమండలి మేనేజర్ సందీప్, అసిస్టెంట్ ఇంజనీర్ లింగారుకు కార్పోరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అశ్వద్దామ రెడ్డి,ప్రీతి రెడ్డి, సాయిజన్ జన్ శేఖర్, కట్టబుచ్చన్నగౌడ్, అబిద్ మిర్జా, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెల్లించలేని దీన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం : విఘ్నేశ్

**తుర్కయాంజాల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో కేవలం 3 కోట్ల రూపాయాలు కేటాయించడం ఇంటికో ఈక ఊరికో కోడి అనే చందంగా ఉందని మంగళవారం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 48 లక్షల వడ్డెర వృత్తిదారుల జనాభా ఉంటే కేవలం మూడు కోట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. వడ్డెర వృత్తిదారుల సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన వడ్డెర వృత్తిదారులకు కేవలం మూడు కోట్లు కేటాయించడం ద్వారా అభివృద్ధికి ప్రభుత ం ఎలా దోహదం చేస్తుందని దుయ్యబట్టారు. బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయించి వడ్డెర వృత్తిదారులకు వడ్డెర బంధును ప్రకటించి వడ్డెర కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. వృత్తిపరంగా చనిపోయిన వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించలేని దీన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు.

## ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తాం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**హయత్‌నగర్, జనవరి 7 ప్రభాతవార్త:** నగర శివారు కాలనీలలో ప్రతిఇంటికి తాగునీటిని అందించే లక్ష్యంతో పని చేస్తున్నామని ఎల్.బి.నగర్‌ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సుమారు 15 కాలనీలకు 1.50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు ఆయన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జలమండలి ఎండీని ఒప్పించి నియోజకవర్గంలో 60 కిలోమీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్ మంజూరు చేయించినట్లుగా తెలిపారు. త్వరలోనే పనులను ప్రారంభించి సాధ్యమయినంత త్వరలో పూర్తిచేయన్నుట్లు వివరించారు. నియోజవర్గంలోని ఆయా కాలనీలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు జక్కిడి మల్లారెడ్డి, కొనసం ధనలక్ష్మి వెంకట్‌రెడ్డి, నాగరాజు, జగదీష్‌యాదవ్, రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలోని శ్రీ పోచమ్మ శ్రీ ఎల్లమ్మ అమ్మవార్ల ఆలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ గంగం శివశంకర్,సభ్యులు దాసరి బలరాం, యంజాల బిక్షపతి, గంగం రాజు, ఎదుళ్ల గౌరీశంకర్, పారంద జగన్‌మోహన్, బోరం కృష్ణ, చింతల మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ పవన్



విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** విద్యుత్ ఎర్త్ వల్ల ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ ఫేస్ టులో పవన్ పర్యటించి కాలనీలో వర్షాలు వచ్చినపుడు షాక్ అర్తింగ్ వస్తున్నాయని, విద్యుత్ స్తంభాలకు తీగలు ప్రమాదకరంగా వున్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ విద్యుత్ ఏఈని పిలిపించి బస్తీలో విద్యుత్ స్తంభాలను చూపించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను ఇండ్లకు తగలకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్య త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అనుమతి లేకుండా హోర్డింగ్‌లు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దు: కమిషనర్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌పరిధిలో అనుమతిలేకుండా హోర్డింగ్‌లు,పోస్టర్లు, బ్యానర్లను ఏర్పాటు చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ సిహెచ్ నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అనుమతి లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడాన్ని నిషేధించడమైనదని ఆయన వెల్లడించారు. అయితే రాజకీయపార్టీలవారు, వ్యాపార సంస్థలవారు చాలా చోట్ల అనుమతి లేకుండా హోర్డింగ్‌లు, పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

అదే విధంగా కార్పొరేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్లలో జాతీయ నాయకులు, మహనీ యుల విగ్రహాల వద్ద కూడా బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇకముందు అనుమతిలేకుండా హోర్డిం గ్‌లు, బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేస్తే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ సిబ్బందితో తొలగించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు హోర్డింగ్‌లు, బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయదలచిన వారు అనుమతి తీసుకొని కార్పొరేషన్‌కు సహకరించాలని కమీషనర్ కోరారు.

## మీర్‌పేట్‌లో రమాబాయి అంబేద్కర్ జయంతి



రమాబాయి అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఐక్య వేదిక నాయకులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని మహనీయుల విగ్రహాలకూడలిలో మంగళవారం మాత రమాబాయి అంబేద్కర్ 125వ జయంతిని నిర్వహించారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆమెచేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు దాసరి బాబు, రాజలింగం, బి.దయాకర్, డి.ప్రభాకర్, దాసరి బిక్షపతి, ఉమేష్, కృష్ణమోహన్, కిశోర్, మహేష్ బాబు, పి.బాలరాజ్, సాయిరెడ్డి, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో కాంగ్రెస్ జోడో యాత్రకు స్పందన

**ఉప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు అపూర్వ స్పందన లభిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ యాత్రను మంగళవారం రామంతాపూర్ కామాక్షిపురంలోని పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, ఎం.డి.తౌఫిక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, బోరంపేట కృష్ణ ముదిరాజ్, తవిడబోయిన గిరిబాబు, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, సుర్వి మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ బ్లాక్ పరిధిలో జోడో యాత్ర చేపట్టినట్లు ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ శాంతి నగర్‌నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో ఇంటింటికి వెళుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావాలని, దేశ ప్రధాని రాహుల్‌గాంధీ కావాలని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని



రామంతాపూర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ సర్కిల్‌లోని అన్ని డివిజన్ల వీధుగా యాత్ర సాగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జి.లక్ష్మారెడ్డి, ఎం.శేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, పి.ప్రకాష్‌రెడ్డి, కొంపల్లి బాలరాజు, ఎం.డి. రఫీక్, కాలేరు జైనవీన్, జలీల్‌పాషా, అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, సంధ్యారాణి, భాస్కర్, మహేష్‌యాదవ్, రాజు, సునీల్‌రెడ్డి, బాలమణి, అనిత, నాగారం వెంకటేష్, దుర్గం నవీన్, బుక్క సురేష్, మంచాల రఘు, షబ్బీర్, శివకాంత్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : మంత్రి మల్లారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. జవహర్‌నగర్‌మున్సిపాలిటీ పరిధిలోని ఫైరింగ్ రేంజ్‌నుంచి చెన్నాపురంవరకు రూ.4.76 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి మల్లారెడ్డి మేయర్ మేకల కావ్య, కమీషనర్ శ్రీరామలింగం, డిప్యూటీ మేయర్ ఆర్.ఎస్ శ్రీనివాస్‌తో కలసి శంకుస్థాపనలు చేపట్టారు. ఇందులో రెండువైపులా రోడ్డు మధ్యలో డివైడర్ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కో..కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఏఈ. రాజశేఖర్, టిపిఎస్ స్రవంతి, ఆర్‌ఓ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే మా ధ్యేయం : ఎసిపి



ఎసిపి శ్యాంసుందర్‌ను సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

**మలక్‌పేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రజలరక్షణే మా ధ్యేయమని మలక్‌పేట డివిజన్ ఎసిపి శ్యాంసుందర్ పేర్కొన్నారు. మలక్‌పేటఎసిపిగా నూతనంగా నియమితులైన శ్యాంసుందర్‌ను ఈస్ట్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడమే పోలీసుల కర్తవ్యమని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు, పోలీసులకు వారధిగా పని చేస్తున్న పీస్ కమిటీ సభ్యుల సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, గ్రేటర్ ఓబిసి వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, ఈస్ట్ జోన్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మజారుద్దీన్, వేముల విజయ్‌కుమార్, నాచం సుధాకర్, మదన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రమాభాయ్ అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు



రమాభాయ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంగమ్మశివకుమార్ తదితరులు

**తుర్కయాంజల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాభాయ్ అంబేద్కర్ 126వ జయంతి సందర్భంగా తుర్కయాంజల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ విచ్చేసి రమాభాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యాంగా నిర్మించిన అంబేద్కర్ కృషి వెనుక తన సతీమణి రమాభాయ్ కష్టాలు, కన్నీళ్లున్నాయని వారి త్యాగంతో పేదలు సాంఘీక, ఆర్థిక, రాజకీయరంగాలలో ఉన్నారని తెలిపారు. వారి జీవిత త్యాగాలను భవిష్యత్తుతరాల వారికి అందించి వారి ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్, మహిళా సంఘం నాయకురాలు సుజాత, రేణుక, సరిత, స్రవంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలి : మున్సిపల్ కమీషనర్

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఫైరింగ్ కట్ట నుండి చెన్నాపురం ఎన్.టి.ఆర్ విగ్రహంవరకు రోడ్డు పనులు చేపట్టనున్న కారణంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న దాకాణ సముదాయాల ముందు ఉన్న పాన్ డబ్బాలు, జూస్ స్టాల్స్, చాయ్ డబ్బాలు, ఇతర దాకాణాలను నిర్వహిస్తున్న వారు రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని జవహర్ మున్సిపల్ అధికారులు తెలిపారు. లేనిపక్షంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి వాటిని తొలగిస్తామని తెలిపారు. ఫైరింగ్ కట్ట నుండి చెన్నాపురం ఎన్.టి.ఆర్ విగ్రహంవరకు నూతన రోడ్డు ఏర్పాటు చేయడం కోసం వాటిని తొలగించాలని జవహర్‌నగర్ మున్సిపల్ అధికారులు కోరారు.

## మహిళల సంక్షేమానికి కృషి : బలాల



షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మహిళలకు ఎల్లవేళలా అందుబాటులోఉండి వారిసంక్షేమానికి కృషి చేస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌బలాల పేర్కొన్నారు. ఎమ్మెల్యే బలాల ఆయన కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంలో అంబర్‌పేట మండలం శంకర్‌నగర్, పల్టాన్, అక్బర్‌బాగ్, కాలడేరాకాలనీ, కమల్‌నగర్, మూసానగర్, అజంపుర తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 32 మంది లబ్దిదారులకు షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కృషి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమం, హక్కుల కోసం సంఘం కృషి చేస్తున్నదని తెలంగాణ మత్స్యకారులు మత స్యకార్మిక సంఘం (టిఎంకెఎంకెఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ ముదిరాజ్, మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఎద్ల మల్లేష్‌ముదిరాజ్‌లు పేర్కొన్నారు. మీర్‌పేట్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో మంగళవారం వారు రంగారెడ్డిజిల్లా మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార్మికులకు ఆధారమైన చెరువులు, కుంటలు కబ్జాకు గురి కాకుండా సంఘం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బాలాపూర్ మండల సంఘం ప్రధాన కార్యదర్శి కుక్కల నర్సింహలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ డి.శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ భగాయత్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించడంతోపాటు, మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### అజంపురలో పలు అభివృద్ధి పనులు : అబ్రార్

**మలక్‌పేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** అజంపుర డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని చంచల్‌గూడలో కొనసాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, మ్యాన్ హోల్స్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉప్పల్ భరత్‌నగర్ కాలనీ కమిటి ఎన్నిక

**ఉప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఉప్పల్ భరత్‌నగర్‌కాలనీ సంక్షేమసంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షునిగా బోరంపేట రవి ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గొరిగె అయిలేష్,ఉల్వ శ్రీకాంత్, తెల్కల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రుషికేష్, కార్యదర్శిగా కె.విశ్వేశ్వర్‌రావు, జన్నిసాయ్, సంయుక్త కార్యదర్శిగా కె.హరికృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శిగా బి.నవీన్‌గౌడ్, అరటికాయల సాయి, కోశాధికారిగా ఎర్ర శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఉగ్గి శ్రీశైలం, ఉప్పు శంకర్, బర్ల రవి,కాయల చందులను ఎన్నికైనట్లు బోరంపేట రవి తెలిపారు.

## మీర్‌పేట్‌లో ఇంటి, నీటి పన్నులు తగ్గించాలి: బిజెపి కార్పొరేటర్లు



వినతి పత్రం ఇస్తున్న గోవర్ధన్‌రెడ్డి, నర్సింహ, కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులు, నీటి పన్నులను తగ్గించాలని బిజెపి ఫ్లోర్‌లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, పార్టీ కార్పొరేటర్లు కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం వారు కమీషనర్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాహిల్స్‌లో మాదిరిగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు విధించడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు వాటిని చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వీకర్ సెక్షన్ ప్రజలకు ఆర్థిక భారం అవుతున్నదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా వాటర్‌వర్క్స్ బిల్లులు సైతం ఎక్కువగా రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ మేరకు ఇంటి పన్నులు, నీటి పన్నులు తగ్గించాలని వారు కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బిజెపి తరపున ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.